RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 262 శనివారం, అక్టోబర్ 10, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు

నెల రోజుల్లో పరిష్కారం

- 500 గజాలలోపు జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలో పరిష్కారం చూపిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.
- ఇందుల్లో అక్రమాలకు తావులేదన్నారు.

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ :హైదరాబాద్, అక్టోబర్ 9: 22ఎ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. 22ఎ సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు ఏడు కీలక ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. తాజాగా జీఓ 59 దరఖాస్తుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందన్నారు. 500 చదరపు గజాలలోపు జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెల రోజుల్లో పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇస్తూ.. మెమో నెం.48030 జారీ చేసినట్లు తెలిపారు.జీఓ 59 అమలులో అక్రమాలకు తావులేదని.. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. గతంలో జీఓ 59 అమలులో జరిగిన అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే జారీ చేసిన కన్వేయన్స్ డీడ్స్ కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలన్నారు. 22-ఎపై శరవేగంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. 22-ఎకు సంబంధించిన 10-12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్‌లో ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు. జీఓ.118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు చెప్పారు.మున్సిపల్ అనుమతులున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తామని మంత్రి తెలిపారు. పరిష్కారం చూపుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

'సర్' పై బీఆర్ఎస్ మౌనం.



హైదరాబాద్, అక్టోబర్ 9:
బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'సర్' ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ-ఫార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని, కాళేశ్వరం కేసులో సీబీఐ అరెస్ట్ చేస్తుందని భయమా అని ప్రశ్నించారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటీఆర్‌కు ఫైవ్‌స్టార్ హోటల్స్ ఎలా వచ్చాయని.. ఆయనకు ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. సర్' ప్రక్రియపై దేశ వ్యాప్తంగా బీజేపీ, మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డెక్కాయన్నారు.

ఫలితాలు వచ్చినప్పుడే

ప్రజాస్వామ్యం ఉన్నట్టా?



హైదరాబాద్:
ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటుకాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్

రాజీనామా చేయాలి



ఢిల్లీ, అక్టోబర్ 9:
సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి ఎంపీలపై కేంద్రం పోలీసుల ద్వారా రాజ్యం ఏలుతోందని విమర్శించారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై పోలీసులతో భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపీల సమావేశం జరుగనుందని తెలిపారు.ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని ఎంపీ అన్నారు. తప్పు చేసిన జ్ఞానేష్ కుమార్, తప్పు చేయించిన మోదీ, అమిత్ షా శిక్షకు అర్హులని వ్యాఖ్యానించారు..

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికలకు

సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్


- ఓటర్ల జాబితా, బీసీ రిజర్వేషన్లపై కీలక ఆదేశాలు
- వైసీపీ పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు- సీజేఐ తీవ్ర వ్యాఖ్యలు





అమరావతి, అక్టోబర్ 9:ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వోన్నత న్యాయస్థానం మార్గం సుగమం చేసింది. ఏపీ హైకోర్టు విధించిన ఆరు వారాల గడువులోగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో కీలక ఉత్తర్వులు జారీ చేస్తూ, ఎన్నికల ఆలస్యానికి తావులేకుండా ముందుకు వెళ్లాలని ఆదేశించింది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే సమయానికి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పూర్తయితే, కొత్తగా రూపొందించిన సమగ్ర ఓటర్ల జాబితా ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలి. ఒకవేళ నోటిఫికేషన్ సమయానికి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పూర్తి కాకపోతే, ప్రస్తుత పాత ఓటర్ల జాబితా ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.వార్డుల పునర్విభజనను సవాలు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వై=జూ) దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. 'ఎన్యూమరేటర్లకు, కేంద్ర ప్రభుత్వానికి లేని ఇబ్బంది వైఎస్సార్‌సీపీకి ఎందుకు వస్తోంది?' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఘాటుగా ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలను కావాలనే వాయిదా వేయించాలనే దురుద్దేశం ఈ పిటిషన్‌లో కనిపిస్తోందని, ఇది ప్రజాప్రయోజనాలకు విరుద్ధమని వ్యాఖ్యానించింది.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది. ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) ను కొట్టివేసిన కోర్టు, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గతంలో నిర్దేశించిన పరిమితి ప్రకారం మొత్తం రిజర్వేషన్లు ఏ పరిస్థితుల్లోనూ 50 శాతానికి మించకూడదని పునరుద్ఘాటించింది.

సర్'పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి



హైదరాబాద్: హైదరాబాద్, అక్టోబర్9: 'సర్' ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవి నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎలక్షన్ కమిషన్‌పై మండిపడ్డారు.'వ్యక్తుల కంటే వ్యవస్థలే గొప్పవి. ఒక్క వ్యక్తిని కాపాడేందుకు ఇంత ఆరాటం ఎందుకు?.. భారత రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కాదు. భారత పౌరుల ఓటుహక్కును హరించే అధికారం ఎవరికీ లేదు. 140 కోట్ల మంది భారతీయుల హక్కుల కంటే ఒక్క వ్యక్తి గొప్పవాడా?.. ఎలక్షన్ కమిషన్‌లో జరుగుతున్న అక్రమాలకు బాధ్యత వహించి.. జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి వైదొలగాలి. 'సర్' ప్రక్రియపై స్వతంత్ర దర్యాప్తునకు బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. 'సర్' ప్రక్రియపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో లోతుగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఏపీ కేబినెట్ ప్రత్యేక భేటీ..

బీసీ రిజర్వేషన్లపై కీలక చర్చ



అమరావతి, అక్టోబర్ 9:
ఏపీ కేబినెట్ ప్రత్యేకంగా సమావేశంకానుంది. ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగనుంది. బీసీ రిజర్వేషన్లపై జీవోలను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌పై చర్చించేందుకు కేబినెట్ సమావేశమవనుంది. కమిషన్ నివేదికను మంత్రివర్గం పరిగణలోకి తీసుకోనుంది. బీసీలకు రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫార్స్ చేసిన రిజర్వేషన్లు, జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకొని వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించనున్నట్లు సమాచారం. మంత్రివర్గం నిర్ణయానికి అనుగుణంగా వెంటనే జీవోలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీసీ రిజర్వేషన్లపై విడుదల చేసిన జీవోలను ప్రభుత్వం ఉపసంహరించుకోనున్నట్లు సమాచారం. కేబినెట్ సమావేశానికి మంత్రులందరూ రావాలని సచివాలయం ఆదేశాలు జారీ అయ్యాయి.

ప్రజల విశ్వాసాన్ని

ఈసీ కోల్పోతోంది



హైదరాబాద్:భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామ కాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

పరిగిలో వీధి కుక్కల బీభత్సం.. పసిపిల్లలపై దాడులు..

- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం.. ?బాలుడి గొంతు పట్టిన కుక్క..
- తిరుమల కాలనీలో కుక్కల స్వైరవిహారం.. భయాందోళనలో జనం
- చిన్నారులపై కుక్కల దాడులు.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ఒక్క కుక్కని పట్టుకుని చేతులు దులుపుకుంటే అయిపోతుందా..
- మున్సిపాలిటీలోని వీధి కుక్కలను అన్నిటిని పట్టుకోవాలని ప్రజల డిమాండ్



పరిగి, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రజల ప్రాణాలంటే అధికారులకు లెక్కలేదా? పన్నులు కట్టించుకుని ఏసీ గదుల్లో కూర్చునే అధికారులు.. అమాయక పిల్లలు రక్తపుమడుగులో తడుస్తుంటే నిద్రపోతున్నారా?" అంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?రోజురోజుకు వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నా, మున్సిపల్ అధికారులు కనీస చర్యలు తీసుకోకుండా మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని మండిపడుతున్నా.. పట్టణ ప్రజలు, వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో వీధి కుక్కలు విరుచుకుపడుతున్నా యి. ఎటు చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ స్థానికులను, ముఖ్యంగా చిన్నారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ?భయాందో ళనలో తిరుమల రెసిడెన్షియల్ కాలనీ వాసులు, ?కాలనీలో వీధి కుక్కల స్వైరవిహారం తారస్థాయికి చేరింది. ?రోడ్లపై నడవాలంటేనే ప్రజలు, అందునా మహిళలు, వృద్ధులు హడలిపోవాల్సిన దుస్థితి నెలకొంది.?ఇళ్ల ముందు ఆడుకోవడానికి వెళ్లే పిల్లలపై కుక్కలు ఒక్కసారిగా విరుచుకుపడు తుండటంతో తల్లిదండ్రులు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోంది. ?కంటిమీద కునుకులేకుండా చేస్తున్న వరుస దాడి ఘటనలు, ?నిత్యం పాఠశాలకు వెళ్లే మార్గంలో ఓ చిన్నారి పాపపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచాయి. ?ఆ ఘటన మరువకముందే, ఇటీవలే మరో బాలుడి గొంతు పట్టుకుని తీవ్రంగా భయభ్రాంతులకు గురి చేశాయి కుక్కలు. అదృష్టవశాత్తు స్థానికులు అప్రమత్తమై కర్రలతో తరుముకు రావడంతో ఆ బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ?ఈ వరుస ఘటనలతో కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మా పిల్లలను బడికి పంపాలంటేనే గుండెల్లో దడ పుడుతోందని కన్నీరుమున్నీరవుతున్నారు.

– మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమా...

ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా పరిగి మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వీధి కుక్కల బెడదపై బాధితులు, కాలనీవాసులు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల స్పందన శూన్యంగా మారింది.అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే కుక్కలు మరింత రెచ్చిపోయి చిన్నారులపై దాడులకు పాల్పడుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం మరియు చైర్మన్, కమిషనర్ స్పందించి, తక్షణమే వీధి కుక్కలను పట్టుకుని వేరే ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

– ఒక్క కుక్కని పట్టుకుని చేతులు దులుపుకుంటే అయిపోతుందా..

అధికారులు కనీస చర్యలు తీసుకోకుండా మొద్దునిద్ర వీడడం లేదన్నారు. కేవలం ఏదో ఒక కుక్కను పట్టుకుని, దానిని పట్టుకున్నామని గ్రూపులో ఫోటో పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? అని తీవ్రంగా ప్రశ్నించారు. తూతూమంత్రపు చర్యలతో కాలనీవాసుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా రని మున్సిపల్ సిబ్బందిపై విరుచుకుపడ్డారు. కేవలం ఒకదానిని పట్టుకుపోతే మిగిలిన గుంపులు మళ్లీ పిల్లలపై దాడులు చేస్తూనే ఉంటాయని వాపోతు న్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పరిగి మున్సిపల్ పరిధిలో సంచరిస్తున్న వీధి కుక్కలను వెంటనే పట్టుకుని వేరే ప్రాంతాలకు తరలించాలని కోరారు. పిల్లలు స్వేచ్ఛగా బయటకు వచ్చేలా, పాఠశాలలకు సురక్షితంగా వెళ్లేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరించారు. ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించి అధికారులు తక్షణమే స్పందించాలని కోరుకుంటున్నారు.

దౌల్తాబాద్ మండల ఎస్సీ విభాగం చైర్మన్‌గా బొర్రోళ్ల స్వామి.

- రెండోసారి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానం





దౌల్తాబాద్ అక్టోబర్ 9

కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల ఎస్సీ విభాగం చైర్మన్‌గా బొర్రోళ్ల స్వామి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. స్వామిపై నమ్మకంతో పార్టీ నాయకత్వం రెండోసారి ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా బొర్రోళ్ల స్వామి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంజా విజయ్‌కుమార్, సిద్దిపేట జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ తప్పెట శంకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్‌రెడ్డి, మంత్రి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్ హెల్త్ రైజింగ్ క్లబ్ సభ్యుడిగా కొణేటి హరీష్.



దౌల్తాబాద్ అక్టోబర్ 9

స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సిద్దిపేట బ్రాంచ్‌కు చెందిన హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కొణేటి హరీష్ రైజింగ్ క్లబ్ మెంబర్‌గా గుర్తింపు పొందారు. ఆరోగ్య బీమా రంగంలో ప్రజలకు సేవలందిస్తూ, ఆరోగ్య బీమా ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నందుకు ఆయన ఈ గుర్తింపు పొందారు.ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు, వైద్య చికిత్సల ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా ఎంతో అవసరమని హరీష్ పేర్కొన్నారు. అనుకోని ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చుల భారం తగ్గించుకోవడానికి ఆరోగ్య బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ ఆర్థిక పరిస్థితి, కుటుంబ అవసరాలకు అనుగుణంగా సరైన ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకోవాలని సూచించారు.

హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా ప్రజలకు వివిధ పాలసీల వివరాలను తెలియజేస్తూ, వాటి ప్రయోజనాలు, నిబంధనలపై అవగాహన కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని కొణేటి హరీష్ తెలిపారు. రైజింగ్ క్లబ్ సభ్యత్వం తనకు మరింత ప్రోత్సాహాన్ని, బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులో కూడా మరింత మంది ప్రజలకు ఆరోగ్య బీమా ప్రాధాన్యతను వివరిస్తూ, బీమా ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని హరీష్ పేర్కొన్నారు.

పండగాని ఊరేళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త...

- పండగ వేళ దొంగల నుంచి రక్షణే లక్ష్యంగా.. ప్రత్యేక సూచనలు
- ఊరికి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలి..
- పరిగి డిఎస్పి శ్రీనివాస్



పరిగి, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :

దసరా పండగ వరుస సెలవుల నేపథ్యంలో స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పరిగి డిఎస్పి శ్రీనివాస్ సూచించారు. ప్రయాణాలకు సిద్ధమయ్యే ముందు ప్రతి ఒక్కరూ ఇళ్ల భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. పండగ ఆనందంలో ఇళ్లను నిర్లక్ష్యం చేయకుండా, దొంగల బారిన పడకుండా కొన్ని ముం దస్తు చర్యలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.?ఈ సందర్భంగా పరిగి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజలు ఎవరైనా తమ కుటుంబంతో కలిసి ఊరికి వెళ్తున్నట్లయితే, ఆ విషయాన్ని ముందస్తుగా తమ స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా సంబంధిత బీట్ ఆఫీసర్‌కు తెలియజేయాలని తెలిపారు. దీనివల్ల ఆయా నివాస ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు.?ప్రజల సౌలభ్యం కోసం పోలీసులు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలను అందుబాటులో ఉంచారు. వీటి ద్వారా ఇళ్ల వద్ద తాళాలు వేసి వెళ్తున్నట్లు సమాచారం ఇస్తే, ఆ ప్రాంతంలో గస్తీని మరింత పెంచుతామని డిఎస్పి తెలిపారు. ఇళ్లల్లో ఎటువంటి పరిస్థితులలోనూ విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు లేదా ఎక్కువ నగదు ఉంచవద్దని హెచ్చరించారు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా సురక్షితమైన ప్రదేశాలలో దాచుకోవడం ఎంతో శ్రేయస్కరమని సూచించారు.

– సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..

సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ ఇళ్ల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఊరికి వెళ్లే ముందు ఆ కెమెరాలు అన్నీ సరిగ్గా పనిచేస్తున్నా యో లేదో సరిచూసుకోవాలని చెప్పారు. ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇంటి గురించి నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి లేదా సమీప బంధువులకు చెప్పి వెళ్లాలని కోరారు. తాము వచ్చే వరకు అప్పుడప్పుడు ఇంటిని కొద్దిగా కనిపెట్టమని వారిని కోరడం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవచ్చని తెలిపారు.

– సోషల్ మీడియా వేదికల్లో ఫోటోలు పెట్టారాదు..

ఇంటి ప్రధాన ద్వారానికి పెద్ద తాళాలు వేలాడదీయడం వల్ల ఎక్కడికైనా వెళ్లారని దొంగలకు సులభంగా అర్థమవుతుందని, కాబట్టి తాళాలు బయటికి కనిపించకుండా లేదా గ్రిల్ గేట్లకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు ఉండాలని డిఎస్పి శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే, తాము కుటుంబంతో సహా ఊరికి వెళు న్నామని, ఇల్లు ఖాళీగా ఉందని సోషల్ మీడియా వేదికల్లో ఎలాంటి ఫోటోలు లేదా పోస్టులు పెట్టకూడదని గట్టిగా హెచ్చరించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే తమ పోలీసు శాఖ ప్రధాన ధ్యేయమని డిఎస్పి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలను పాటిస్తూ, పండగ సెలవులను ఎటువంటి టెన్షన్లు లేకుండా ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రయాణ సమయాల్లో లేదా ఎవరికైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే డయల్ వందకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఎల్ నీనో రైతులకు అవగాహన సదస్సు



తుర్కపల్లి ,అక్టోబర్ 9

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో రైతు నేస్తం, ఎఫ్ పి ఓ ఆర్గనైజేషన్ సంస్థల ఆధ్వర్యంలో ఎల్ నీనో ప్రభావం వల్ల రాబోవు కరువును ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటలను వేయాలని, నీటిని పొదుపుగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సముద్రాల వెంకటేష్, రైతు నేస్తం సంఘం అధ్యక్షులు చాడ కరుణాకర్ రెడ్డి, రైతు నేస్తం, ఎఫ్ పి ఓ సంఘాల వర్కర్స్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పరిగిలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం..

పరిగి, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం మరియు 25 సంవత్సరాల సేవా సమర్పణ వేడుకలను పురస్కరించుకుని పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ నం. 1 పాఠశాలలో 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా డ్రాయింగ్ పోటీలు, ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, వక్తృత్వ నైపుణ్యాలు, దేశభక్తి, సేవాభావం సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ జి. అనూష బాబ్జీ, బీజేపీ కార్యకర్త లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మరియు ఉపాధ్యాయ బృందం పూర్తి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ?విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహను పెంపొందించేం దుకు ఇలాంటి విద్యా వికాస కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు. విజయం సాధించిన విద్యార్థులకు, ఉత్సాహంగా పాల్గొన్న అందరికీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోనాపూర్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





దౌల్తాబాద్,అక్టోబర్ 9 మండల పరిధిలోని కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు..విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను పరిచయం చేయడంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, ప్రీ ప్రైమరీ పాఠశాల సిబ్బంది , సునీత పాల్గొన్నారు.

చిట్యాల గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు:



చిట్యాల అక్టోబర్ 9 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూలతో కళకళలాడింది. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగల నిర్వహణ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, పండుగల ద్వారా ఐక్యత, స్నేహభావం, ప్రకృతి పరిరక్షణ వంటి విలువలను అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరగడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే మా లక్ష్యం...

- 107 మంది పోలీసులతో ముమ్మర తనిఖీలు...
- కార్డన్ సెర్చ్ లో.. భారీగా వాహనాలు, మద్యం స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన పరిగి డిఎస్పీ శ్రీనివాస్



కుల్కచర్ల, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :
పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ -- విస్తృత తనిఖీలు, ?107 మంది పోలీసు సిబ్బందితో తనిఖీలు.. 54 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 34 లీటర్ల మద్యం స్వాధీనం.. ఇద్దరు రౌడీషీటర్ల పరిశీలన ?వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం మరియు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా శుక్రవారం తెల్లవారుజామున వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. పరిగి డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఉదయం 5:00 గంటల నుంచి 7:00 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 107 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కుల్కచర్ల గ్రామంలోని కిండిగేరి ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ ఇళ్ల తనిఖీలు, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికల పరిశీలన వంటి ముందస్తు నేర నియంత్రణ చర్యలు చేపట్టారు.

– తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న వివరాలు..
54 ద్విచక్ర వాహనాలు: వాహనాల పత్రాలు, సంబంధిత వివరాలను పరిశీలించే క్రమంలో స్వాధీనం చేసుకున్నారు. ?2 ఆటోలు: వాహనాల తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకున్నారు. ?34 లీటర్ల మద్యం: తనిఖీల సందర్భంగా అక్రమంగా ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు రౌడీషీటర్లు: నేర నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరు రౌడీషీటర్లను తనిఖీ చేసి, వారి కదలికలు మరియు వివరాలను పరిశీలించారు.ఈ తనిఖీల ద్వారా నేరాలకు అవకాశం కల్పించే పరిస్థితులను ముందుగానే గుర్తించడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను కాపాడడం వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.


ఈ సందర్భంగా పరిగి డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. సైబర్ నేరాల
పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామాలు, ప్రధాన కూడళ్లు రద్దీగా ఉండే ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, తప్పు చేసిన వ్యక్తులను సులభంగా గుర్తించవచ్చని వివరించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించడం, పోలీసు--ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, నేరాల నివారణ లో ప్రజలను భాగస్వాములను చేయడం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, పరిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్ రెడ్డి, కుల్కచర్ల, పరిగి, చెన్గోముల్, దోమ, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, 12 మంది మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



వలిగొండ అక్టోబర్ 9
యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ యాదగిరిగుట్ట మండలం సైదాపూర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి, అక్టోబర్ 21న నిర్వహించనున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని గౌరవప్రదంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరేడ్ నిర్వహణ, బందోబస్తు, వేదిక ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలు, కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకునే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం:



చిట్యాల , అక్టోబర్ 9 :
బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు కర్ణాటక రాష్ట్ర సహ ఇన్‌చార్జిగా నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొని డాక్టర్ కాసం వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ప్రసాదాన్ని ఆయనకు అందజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొనే వారన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడంతో పాటు, ఏబీవీపీలో వివిధ హోదాల్లో పనిచేశారు.అనంతరం భారతీయ జనతా పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టి తనదైన గుర్తింపు పొందారు. యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా, యువమోర్చా జాతీయ కార్యదర్శిగా, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు.తాజాగా కర్ణాటక రాష్ట్ర సహ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో కీలక ఘట్టంగా నిలిచింది. గతంలో ఆలేరు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్,కూరెళ్ల శ్రీను, పల్లె వెంకన్న, చికిలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల ముసుగులో విచ్చలవిడిగా అవినీతి..

- ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేయాలి...
- అర్హులకు మొండిచెయ్యి.. అనర్హులకే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు
- తక్షణమే కమిటీలను రద్దు చేయాలని మందిపల్ వెంకట్ డిమాండ్



పరిగి, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :
గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన కమిటీల వల్ల తీవ్ర స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీల ప్రవర్తనపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తోందని, తక్షణమే ఈ కమిటీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ?పంచాయతీరాజ్ వ్యవస్థలో ఇళ్లు, పెన్షన్లు వంటి సంక్షేమ పథకాల కేటాయింపునకు గ్రామసభలు, గ్రామపంచాయతీ తీర్మానాలే ప్రాతిపదికగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి చట్టబద్ధత లేని ప్రైవేటు వ్యక్తులతో కూడిన కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం సరికాదని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ కమిటీలను పూర్తిగా రద్దు చేసి, ఆ బాధ్యతలను నూతన సర్పంచ్, పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యదర్శికి అప్పగించాలని కోరారు. గ్రామసభలను బహిరంగంగా నిర్వహించి సొంత ఇల్లు లేని నిజమైన నిరుపేద కుటుంబాలను గుర్తించి, అర్హత ఆధారంగానే ఇళ్లు మంజూరు చేయాలని ఆయన సూచించారు. కొన్ని ప్రాంతాల్లో ఆర్థికంగా మంచి స్థోమత ఉన్నవారికి, ప్రధాన రహదారుల పక్కన వెంచర్లలో ఇళ్లు నిర్మించుకునే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్ల కేటాయిస్తున్నారని ఆరోపించారు. ప్రధాన రహదారుల వెంట షట్టర్లు ఏర్పాటు చేసుకునే ఆర్థిక శక్తి ఉన్నవారు నిజమైన నిరుపేదలు ఎలా అవుతారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.నిజమైన అర్హులను పక్కనపెట్టి, తమకు అనుకూలంగా ఉన్నవారికే లబ్ధి చేకూరుస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు. అటువంటి అక్రమ ఇళ్ల కేటాయింపులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలన చేపట్టి, లబ్ధిదారుల అర్హతను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వారికి ఇళ్లు మంజూరైనట్లు తేలితే, వెంటనే ఆ ఇళ్లను రద్దు చేసి నిజమైన నిరుపేదలకు అవకాశం కల్పించాలని కోరారు.పేదల సొంతింటి కలను రాజ కీయాలకు అతీతంగా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద ని గుర్తుచేశారు. గ్రామసభల ద్వారా నిజమైన నిరుపేదలను గుర్తించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో చట్టపరమైన మార్గాలను ఆశ్రయించి హైకోర్టును ఆశ్రయిస్తామని మందిపల్ వెంకట్ తీవ్రంగా హెచ్చరించారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన అధికారులు

- ఉపాధి కూలీలకు సూచనలు చేసిన అధికారులు,

నవాబుపేట, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :
మండలం కేశవరావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న వ్యవసాయ కుంటల (ఫామ్ పాండ్) పనులను అధికారులు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్శనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయరాం నాయక్, సహాయ సంచాలకులు ఎం జ్యోతి మరియు సాంకేతిక సహాయకుడు పాల్గొని, వ్యవసాయ కుంటల తవ్వకం పనుల పురోగతిని పరిశీలించారు. పనుల్లో పాల్గొంటున్న ఉపాధి కూలీలతో మాట్లాడి, పనుల నాణ్యత, కొలతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి కూడా హాజరై, పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కూలీలకు సూచించారు. వ్యవసాయ కుంటల వల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతులకు వ్యవసాయంలో ఎంతో మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ?చిత్రంలో అధికారులు కూలీలకు పనులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం కనిపిస్తోంది. గ్రామంలో ఉపాధి పనులు సక్రమంగా జరుగుతున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



అనంతసాగర్ పాఠశాలలో మంచి నీటి కష్టాలు...

- మంచినీటి కోసం రోడ్లెకుతున్న విద్యార్థులు.
- సమస్యపై అడిగితే మొండిగా సమాధానం చెపుతున్న..సర్పంచ్..
- అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలంటున్నా గ్రామస్తులు

కుల్కచర్ల, అక్టోబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :
మంచినీరు లేక ఇళ్ల దగ్గరికి, సంపుల వద్దకు వెళ్లి గిన్నెలు కడుగుతున్న విద్యార్థులు సమస్య పరిష్కరించాలని కోరితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్న సర్పంచ్ ?వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం కరవవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. పాఠశాలలో నీటి వసతి పూర్తిగా నిలిచిపోవడంతో చిన్నారుల తిప్పలు రోజురోజుకూ మితిమీరుతు న్నాయి. పాఠశాలలో సరిపడా నీరు అందుబాటులో లేకపోవడంతో, మధ్యాహ్న భోజన సమయాల్లో విద్యార్థులు తీవ్ర అష్టకష్టాలు పడుతున్నారు. భోజనానంతరం గిన్నెలు కడుక్కోవడానికి తాగునీటి కోసం విద్యార్థులు బడి బయటకు వెళ్లాల్సి వస్తోంది. గ్రామంలోని వివిధ ఇళ్ల వద్ద ఉన్న సంపుల దగ్గరికి, సింగిల్ ఫేస్ మోటార్ల వద్దకు నడుచుకుంటూ వెళ్లి నీళ్లు తాగుతూ, గిన్నెలు కడుక్కుంటున్న దుస్థితి నెలకొంది. చిన్నారులు పాఠశాల సమయంలో ఇలా రోడ్లపై తిరుగుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.?ఈ తీవ్రమైన సమస్యపై పాఠశాల ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే.. తాము ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని, పై అధికారులకే ఈ విషయం నివేదించామని చేతులు దులుపుకుంటు న్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇక గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన సర్పంచ్ మరింత బాధ్యతారహి తంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పాఠశాలలో నెలకొన్న నీటి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా.. “నేనెందుకు చేపిస్తా? నీకు అంత ఇంట్రెస్ట్ ఉంటే మీరే చేపించుకోండి” అంటూ అత్యంత దురుసుగా, మొండిగా సమాధానం ఇచ్చినట్లు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. గ్రామ అభివృద్ధిని గాలికొదిలేసి, కనీసం విద్యార్థుల దాహా ర్తిని తీర్చే దిశగా కూడా ఆలోచించని సర్పంచ్ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక బాధ్యతగల సర్పంచ్గా ఉండి, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి మండల మరియు జిల్లా స్థాయి అధికారులను సంప్రదించి ఉండాల్సిందని గ్రామస్తులు అభిప్రాయపడుతు న్నారు. పాఠశాలకు శాశ్వత ప్రాతిపదికన నీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాల్సింది పోయి, ఇలా బాధ్యతారాహి త్యంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు, స్థానిక పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి అనంతసాగర్ పాఠశాలలో నెలకొన్న మంచినీటి కొరతను వెంటనే పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, డిమాండ్ చేస్తున్నారు.





తెలంగాణలో 95 లక్షల ఓట్ల తొలగింపు వార్త అవాస్తవం: ఎన్నికల ప్రధానాధికారి



హైదరాబాద్, అక్టోబర్ 9:
తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్లను మాత్రమే ఏఎస్డీడీ కేటగిరీలో గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 92,88,187 నోటీసులు జారీ చేశామని చెప్పారు. 92,23,486 మంది ఓటర్లకు నోటీసులు అందగా.. ఇంకా 64,701 నోటీసులను పంపిణీ చేయాల్సి ఉందన్నారు.ఇప్పటివరకు నోటీసులు అందుకున్న వారిని 82,11,205 మంది విచారణలు పూర్తి అయినట్లు ఎస్ఈసీ తెలిపారు. తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు 74,62,851 మందిని అర్హులుగా గుర్తించామని.. అనర్హులుగా గుర్తించిన ఓటర్లు 12,969 మంది మాత్రమే అని తెలిపారు. మరో 18,12,367 మంది ఓటర్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. 2026, నవంబర్ 5 లోపు మిగిలిన నోటీసులపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఓటర్ల జాబితాపై వచ్చిన వార్త వాస్తవాలకు దూరంగా ఉందన్న తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి పేర్కొన్నారు.

రైతులకు కరెంట్ ఇవ్వకుంటే నిరసన ఢిల్లీకి చేరుతుంది

సిద్దిపేట, అక్టోబర్ 9:
కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోడు వినిపించడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శలు గుప్పించారు.(శుక్రవారం) అక్బర్పేట భూంపల్లి మండలం సిద్దిపేట – రామాయంపేట హైవేపై రైతులకు సరిపడా కరెంట్ సరఫరా చేయడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు చేపట్టిన ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఓట్ల కోసం గ్రామాలలోకి వచ్చారని.. అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు వేసిన వేల ఎకరాల పంట ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టన్నా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూడవెల్లి వాగులో తాము నింపిన నీళ్లు ఇంకా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 18 గంటల పాటు కరెంట్ ఇవ్వకుంటే ఇక్కడ ప్రారంభమైన నిరసన ఢిల్లీకి చేరుకుంటుందని హెచ్చరించారు. నీళ్లు, కరెంటు కోసం ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణను కూడా సాధించుకున్నామని గుర్తుచేశారు. గతంలో బీజేపీ హయాంలో దొడ్డు వడ్లు కొనుగోలు చేయమని చెబితే కేసీఆర్ ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్ ముందు నిరసన తెలిపామన్నారు. ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వారి కోసం తన పదవికి కూడా రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.



ప్రతినెలా కమిషన్లు, ఆపై వడ్డీ వ్యాపారాలు – పారిశుద్ధ్య కార్మికులపై సూపర్‌వైజర్ల దందా

హైదరాబాద్:మనం ఆరోగ్యంగా ఉండేందుకు అనేక జాగ్రత్తలను పాటించాలి. మరీ ముఖ్యంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అయితే ఇంట్లో చెత్తను మనం శుభ్రపరిస్తే వీధుల్లోని చెత్తను పలువురు సఫాయి కార్మికులు నిత్యం తొలగిస్తున్నారు. వీరు నిత్యం రోడ్లను శుభ్రం చేస్తున్నారు. అయితే కొందరు సూపర్‌వైజర్లు మాత్రం వారి జేబులు కొడుతున్నారు. సఫాయి కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారు.ఒక్కో కార్మికుడి నుంచి ప్రతి నెలా రూ. 1,000 వసూలు చేస్తున్నారు. రాజధానిలోని మూడు కార్పొరేషన్ల పరిధిలో దాదాపుగా 28 వేల మంది కార్మికులు ఉన్నారు. వారిలో సుమారు సగం మందికి పైగా ఇలా నెల వారి మామూళ్లు ఇవ్వాల్సి వస్తోంది. ఈ లెక్కన చూసుకుంటే సూపర్?వైజర్లు ప్రతినెలా సుమారు రూ.1.5 కోట్ల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా పోగేసిన సొమ్ముతో వడ్డీ వ్యాపారాలు చేస్తున్నారు. అది కూడా రూ.5 వడ్డీకి ఇస్తున్న ట్లు తెలిసింది. సకాలంలో చెల్లిం చని కుటుంబాలను మా నసిక ంగా వేధి స్తున్నా రు. ఏటీఎం కార్డులతో ఖాతా లు ఖాళీతమ కింద పనిచేసే కార్మికుడు నెలకు రూ. 1000 కమీషన్‌గా ఇవ్వాలి. పైగా తీసుకున్న అప్పు నకు ప్రతి నెలా వడ్డీ చెల్లిం చాలి. వీరు అప్పు ఇచ్చే సమయంలో ముందుగానే వారి నుంచి ఏటీఎం తీసుకుంటున్నారు. గడువు లోపు అసలు, వడ్డీ ఇవ్వకుంటే వారి నుంచి ముందుగా తీసుకున్న ఏటీఎం కార్డుతో వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.ఆ నిబంధనే వారికి కలిసొచ్చింది పారిశుద్ధ్య కార్మికులు ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 వరకు విధుల్లో ఉండాలి. ఆపై సంబంధిత అధికారులు, సూపర్?వైజరు ఉదయం, మధ్యాహ్నం కార్మికుల ముఖ హాజరు తీసుకుంటారు. రోజుకు సగటున ఒక్కో కార్మికుడికి వేతనం రూ.550గా ఉంటుంది. అయితే రెండు, మూడు రోజులు విధులకు రాకపోతే దీనికి తగిన విధంగా జీతంలో కోత పడుతుంది. ఈ నిబంధనే సూపర్?వైజర్లకు కలిసొచ్చింది. దీనిలో భాగంగా కొందరు పని చేయకపోయినా హాజరు వేయడం, కొందరికి హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడం, నకిలీ హాజరుతో పూర్తి జీతం ఇప్పిస్తామంటూ సూపర్ వైజర్లు కమీషన్లను సంప్రదాయంగా మార్చారు.



దసరాకు టీజీఎస్ఆర్టీసీ 7 వేల ప్రత్యేక బస్సులు.. 40శాతం అదనపు ఛార్జీలు



హైదరాబాద్, అక్టోబర్ 9: దసరా పండుగ నేపథ్యంలో విద్యా సంస్థలకు సెలవులు రావడంతో ప్రజలు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో నగరంలోని బస్టాండ్లలో భారీగా రద్దీ నెలకొంది. జేబీఎస్, ఎంబీబీఎస్ బస్టాండ్లు ప్రయా ణికులతో కిటకిటలాడు తున్నాయి. దసరాకు ప్రయాణి కుల రద్దీ దృష్ట్యా (శుక్రవారం) నుంచి 7 వేల స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపనుంది. ప్రత్యేక బస్సుల్లో 40 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నారు.కరీంనగర్ జోన్ నుంచి 3,533 స్పెషల్ బస్సులు, హైదరాబాద్ జోన్ నుంచి 2,155 ప్రత్యేక బస్సులు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. ఈనెల 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. తిరుగు ప్రయాణ రద్దీ దృష్ట్యా 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.ఎంజీబీఎస్, జేబీఎస్ సహా ప్రధాన ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రయాణికుల కోసం షెడ్స్, తాగునీరు, కుర్చీలు, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన ప్రత్యేక బస్సుల్లో మాత్రమే 1.5 రెట్లు వరకు సవరించిన టికెట్ ధరలు ఉండనున్నాయి. ఇక, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం యథావిధిగా అమలులో ఉండనుంది.

రైతులకు సరిపడా విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



సూర్యాపేట: రైతులకు వ్యవసాయానికి సరిపడా కరెంటు అందించాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండ వద్ద ఉన్న సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని వాపోయారు.అసలే వర్షాకాలంలో వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నకు, కరెంటు కోతలు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు?

హైదరాబాద్: ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దని హైదరాబాద్? సీపీ సజ్జనర్ ప్రజలకు సూచించారు. అర్ధరాత్రి రోడ్ల పైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ట్యాంక్‌బండ్‌తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్‌లు చేయవద్దని నగర ప్రజలను కోరారు. ముఖ్యంగా యువతకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.పుట్టినరోజు నాడే దుర్మరణం చెందడం సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుండటం బాధాకరమన్న సజ్జనర్, రెండు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి పుట్టినరోజు నాడే దుర్మరణం చెందడం ఎంతో కలిచి వేసిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ప్రాణాలు నిలపలేకపోయినట్లు పేర్కొన్నారు.బర్త్ డే కుటుంబానికి సంబంధించిన వేడుకభవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్ బండ్?పై ప్రమాద స్థలాన్ని పరిశీలించామని సజ్జనర్? తెలిపారు. అక్కడ జరుగుతున్న ప్రమాదాలపై వివిధ ప్రభుత్వ విభాగాలతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించామన్న ఆయన, పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుక అని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేశారు.నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధంఅర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం ఉండకపోవడంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయన్న సజ్జనర్, అలాంటి సమయంలో చిన్న పిల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఎంత మాత్రం వివేకం కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలని చెప్పారు. అసలు ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.గతంలోనే జీహెచ్ఎంసీ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. తమ పోలీసులు నిరంతరం పహారా కాస్తూ అక్కడికి వచ్చేవారిని పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి విషాదాలు పునరావృతం అవుతున్నాయని, కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబురాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు.



తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
శనివారం, అక్టోబర్ 10, 2026

నెట్స్‌లో బుడ్డోడి ఊచకోత..

రాంచీ నెట్స్ ప్రాక్టీస్‌లో బంతి పదే పదే గాల్లోకి లేచి స్టాండ్స్‌లో పడుతుంటే అక్కడున్న సెక్యూరిటీ, మీడియా ప్రతినిధులు సైతం కళ్లప్పగించి చూశారు. 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ బ్యాట్ ఝుళిపిస్తుంటే మైదానంలో పవర్ హిట్టింగ్ తుఫాను చెలరేగింది. వెస్టిండీస్‌తో రెండో టీ20 సమరానికి ముందు టీమిండియా క్యాంప్‌లో సెలక్షన్ సెగలు పుట్టిస్తూ, తానెంతటి విధ్వంసకారుడో ఈ బీహార్ కుర్రాడు చేసి చూపించాడు. హోమ్ గ్రౌండ్‌లో లోకల్ హీరో ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా విరుచుకుపడగా, వైభవ్ ఆడిన షాట్లు నెట్ సెషన్‌కే అసలైన హైలైట్‌గా నిలిచాయి.రాంచీ నట్స్‌లో విధ్వంసం.. తుది జట్టు పిలుపు ఖాయమా?ఛోటానాగ్‌పూర్ పీఠభూమి చల్లని గాలుల మధ్య రాంచీ స్టేడియంలో భారత ఆటగాళ్లు దాదాపు రెండు గంటల పాటు చెమటోడ్చారు. నెట్ సెషన్‌లో కనిపించిన కీలక అంశాలు:వైభవ్ షో స్టాపర్ ఇన్నింగ్స్: సంజూ శాంసన్ వైఫల్యాల నేపథ్యంలో తలుపు తడుతున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ నెట్స్‌లో బౌండరీలను సునాయాసంగా క్లియర్ చేశాడు. ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్ సమీపంలోని సైట్ స్క్రీన్‌ను, స్టాండ్స్‌ను లక్ష్యంగా చేసుకుంటూ పవర్‌ఫుల్ షాట్లతో హోరెత్తించాడు.హోమ్ బాయ్ ఇషాన్ కిషన్ ఊపు: జేఎస్‌సీఏ స్టేడియంపై పూర్తి పట్టున్న జార్ఖండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ స్పిన్నర్లను చీల్చిచెండాడాడు. రవి బిష్ణోయ్, నమన్ ధీర్, అభిషేక్ శర్మల బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ సిక్సర్ల మోత మోగించాడు.సీనియర్ల గైర్హాజరు: ఆప్షనల్ ప్రాక్టీస్ కావడంతో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, పేసర్ మయాంక్ యాదవ్ విశ్రాంతి తీసుకున్నారు.కోచ్ ప్రశంసలు: దేశవాళీ క్రికెట్ ద్వారా అద్భుత పునరాగమనం చేసిన కిషన్ ఇప్పుడు ఎంతో పరిణతితో ఆడుతున్నాడని, హోమ్ గ్రౌండ్‌లో చెలరేగుతాడన్న నమ్మకం



: కప్పు కొట్టేశాం.. పెద్దల ఆశీర్వాదం తీసుకున్నాం.. వైభవ్ సూర్యవంశీ సంస్కారం చూశారా ?

జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో భారత యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఫైనల్ పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో తలపడిన టీమిండియా కుర్రాళ్లు అసాధారణ పోరాట పటిమను కనబరిచారు. బ్యాటింగ్‌లో హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఛేదనలో పాకిస్తాన్ జట్టు కూడా గట్టి పోటీనిచ్చింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 192 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి వరకు నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ పోరులో భారత బౌలర్లు, ఫీల్డర్లు ఒత్తిడిని జయించి 19 పరుగుల తేడాతో అపురూప విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయంతో భారత్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక స్వర్ణ పతకం చేరింది.అబ్బురపరిచిన వైభవ్ సూర్యవంశీగెలుపు ఆనందంలో మునిగిపోయిన భారత ఆటగాళ్లకు పతక ప్రదానోత్సవ వేడుక అత్యంత భావోద్వేగ క్షణంగా నిలిచింది. ఈ వేడుకలో పాల్గొన్న అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసీసీ ఛైర్మన్ జై షా భారత జట్టు సభ్యులను అభినందించారు. ప్రతి ఆటగాడిని పేరు పేరునా పలకరిస్తూ వారి ప్రదర్శనను ప్రశంసించారు. ఈ క్రమంలోనే యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ జై షా వద్దకు రాగానే, పెద్దలపట్ల గౌరవాన్ని చాటే భారతీయ సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయన పాదాలకు నమస్కరించారు. ఈ హృదయపూర్వక దృశ్యం అక్కడున్న అందరి దృష్టిని ఆకర్షించింది. మైదానంలో దూకుడుగా ఆడే ఈ కుర్రాడు మైదానం వెలుపల చూపిన వినయవిధేయతలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.ఈ టోర్నమెంట్ అంతటా భారత యువ ఆటగాళ్ళు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఒత్తిడిని జయించి ఆడే తత్వంతో పాటు, క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఈ కుర్రాళ్ళు దేశం గర్వపడేలా చేశారు. పాకిస్తాన్‌తో జరిగిన తుది పోరులో బ్యాటర్లు భారీ స్కోరు సాధించడమే కాకుండా, కీలక సమయాల్లో బౌలర్లు రాణించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. ఆసియా వేదికపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసిన ఈ విజయం భవిష్యత్తు తరాలకు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.పసిడి పతకం గెలిచిన ఆనందం ఒకవైపు ఉంటే, పతక ప్రదాన వేదికపై జరిగిన ఈ వినయపూర్వక సంఘటన మరోవైపు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. క్రీడల్లో గెలుపు ఎంత ముఖ్యమో, పెద్దలపట్ల గౌరవం కూడా అంతే ముఖ్యమని వైభవ్ సూర్యవంశీ నిరూపించారు. ఈ అపురూప క్షణాలు భారత క్రికెట్ అభిమానుల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయి.



ఇక లాభం లేదురా బుడ్డోడా.. టీమిండియాలో చోటు కోసం జైస్వాల్ కీలక నిర్ణయం..!



మిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన ఆటకి మరో నైపుణ్యాన్ని జోడించేందుకు సిద్ధమవుతున్నాడు. రంజీ ట్రోఫీ కొత్త సీజన్ ప్రారంభానికి ముందు ముంబై జట్టుతో కలిసి వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేస్తూ జైస్వాల్ కనిపించడం క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. 24 ఏళ్ల జైస్వాల్ గ్లోవ్స్ ధరించి వికెట్ల వెనక కీపింగ్ సాధన చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. అక్టోబర్ 11న వాంఖడే స్టేడియంలో చండీగఢ్‌తో ముంబై ఆడుతున్న తొలి రంజీ మ్యాచ్ కి అతడు అందుబాటులో ఉండనున్నాడు.బ్యాటర్‌గా ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటిన జైస్వాల్ గతంలో లెగ్ స్పిన్ కూడా ప్రయత్నించాడు. ఇప్పుడు వికెట్ కీపింగ్ పై దృష్టి పెట్టడం ద్వారా తన ఆటలో మరో కోణాన్ని అభివృద్ధి చేసుకోవాలని చూస్తున్నాడు. ముఖ్యంగా టీమిండియా బెంచ్ బలం కారణంగా కొత్త ఆటగాళ్లతో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో టీమిండియాకు ఆల్ ఇన్ వన్ ప్లేయర్‌గా తీర్చిదిద్దుకునే క్రమంలో జైస్వాల్ ముందుకు సాగే ప్రణాళికలు చేసుకుంటున్నాడు.

గ్రామాలకు శాటిలైట్ కనెక్టివిటీ.. జియో మరో చారిత్రాత్మక నిర్ణయం.



జియో మరో సంచలన నిర్ణయానికి నాంది పలికింది. భూమిపై మొబైల్ నెట్‌వర్క్‌లు, ఫైబర్ రంగంలో దూసుకెళ్తున్న జియో.. ఇప్పుడు ఏకంగా అంతరిక్షంపై కన్నుసింది. దాదాపు 1,600 శాటిలైట్లతో కూడిన ప్రతిపాదిత కాన్‌స్టెలేషన్‌తో పాటు భారత్‌లో 23 గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది. భౌగోళికంగా టెరెస్ట్రియల్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయడం, కష్టమైన ప్రాంతాలకు కూడా కనెక్టివిటీ విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తోన్నట్లు జియో తెలిపింది. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2026లో శాటిలైట్ కనెక్టివిటీ విజన్ గురించి ప్రకటన జారీ చేసింది. 'సావరిన్ శాటిలైట్ కనెక్టివిటీ'గా దీనిని చెబుతుండగా.. ఇందులో సుమారు 1,600లో ఎర్త్ ఆర్బిట్ (ఞజూ) శాటిలైట్లతో కూడిన ప్రతిపాదిత కాన్‌స్టెలేషన్‌ను సమావేశంలో ఆవిష్కరించారు. డిజైన్, ఇంజినీరింగ్, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ నుంచి లాంచ్, డిప్లాయ్‌మెంట్, ఆపరేషన్స్ వరకు భారత్‌లోనే నియంత్రణ ఉండేలా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.ఈ ప్రణాళికలో భాగంగా జియో 23 ప్రతిపాదిత గ్రౌండ్ స్టేషన్లు కీలక పాత్ర పోషించనున్నాయని చెప్పవచ్చు. ఇందులో భాగంగా శాటిలైట్ నెట్‌వర్క్‌ను భారత భూభాగంలోని టెరెస్ట్రియల్ మౌలిక వసతులతో అనుసంధానించనున్నారు. శాటిలైట్ నెట్‌వర్క్‌ను ఇప్పటికే కలిగి ఉన్న టెరెస్ట్రియల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రణాళిక కూడా జియో చేస్తోంది. భారత భూభాగం, సముద్ర ప్రాంతాలకు 100 శాతం కవరేజ్, 6 లక్షలకు పైగా గ్రామాలకు కనెక్టివిటీ అందించే విజన్‌ను ఈ ప్రదర్శనలో చూపించారు. మారుమూల గ్రామాలు, ద్వీప ప్రాంతాలు, సరిహద్దు ఔట్‌పోస్టులు ప్రధాన దృష్టి ప్రాంతాలుగా ఉండగా.. ఎంటర్‌ప్రైజ్ కనెక్టివిటీ, రిమోట్ సైట్లు, ఏవియేషన్, మారిటైమ్, ప్రభుత్వ రంగం, రక్షణ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో కూడా ఈ టెక్నాలజీని వినియోగించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డైరెక్ట్-టు-డివైస్ (ణ2ణ) కాలింగ్ సదుపాయాన్ని కూడా కల్పించే లక్ష్యం పెట్టుకున్నారు.
ఈ ఏడాది ఇండియా మొబైల్ కాంగ్రెస్ థీమ్ 'స్కేల్ విత్‌ౌట్ బౌండరీస్'గా నిర్ణయించారు. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐఎంసీ 10వ ఎడిషన్‌ను ప్రారంభించారు. సాంకేతికత, కనెక్టివిటీని సంప్రదాయ పరిమితులను దాటి విస్తరించాలన్న ఆలోచనను ఈ థీమ్ ప్రతిబింబిస్తోంది. టవర్లు, ఫైబర్ నెట్‌వర్క్‌ల పరిమితులను దాటి అంతరిక్ష ఆధారిత మౌలిక వసతుల ద్వారా కనెక్టివిటీని విస్తరించే జియో శాటిలైట్ ప్రణాళిక దీనికి ఒక సాంకేతిక ఉదాహరణగా నిలుస్తోంది. కాగా ప్రస్తుతం

ట్యాక్స్‌పేయర్లకు గుడ్‌న్యూస్.



జీఎస్టీ కౌన్సిల్ గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటి అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచింది.జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన అమలు, ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు.ఇప్పటివరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఞజ) వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశంతో సంస్కరణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి.అదే సమయంలో జీఎస్టీ కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించే పరిమితిని కూడా భారీగా పెంచారు. ఇప్పటివరకు రూ.1 కోటి పన్ను ఎగవేతకు సంబంధించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ ప్రారంభించే అవకాశం ఉండగా.. ఇకపై ఆ పరిమితిని రూ.5 కోట్లకు పెంచారు. అంటే రూ.5 కోట్లకు లోబడిన పన్ను ఎగవేత కేసుల్లో క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు వెళ్లే అవకాశం తగ్గనుంది.ఈ మార్పులను పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయడం, వ్యాపార సంస్థలపై అనవసరమైన చట్టపరమైన ఒత్తిడిని తగ్గించడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. జీఎస్టీ 2.0లో భాగంగా కేవలం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నిబంధనలే కాకుండా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వ్యవస్థలో మార్పులు, రిఫండ్లను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం వంటి పలు అంశాలపై కూడా కౌన్సిల్ దృష్టి సారించింది.
మొత్తంగా చూస్తే, జీఎస్టీ అమలులో కఠినమైన క్రిమినల్ చర్యల కంటే పన్ను వసూళ్లు, అనుసరణ, సులభమైన వ్యాపార విధానాలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తాజా నిర్ణయాలు ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి రావడానికి అవసరమైన చట్టపరమైన సవరణలు, తదుపరి ప్రక్రియ కూడా కీలకం కానున్నాయి.

ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు



ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్‌జ (ఖఅశీష ్‌శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్‌జ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ కామీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ?
ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?
ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఞూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.
ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్‌జ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్‌జ లేదా ఖ్‌జ ఖజూఞ్ఫవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ఞూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

అతనితో పని చేయడం, స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ప్రత్యేకం



కథ ఎంత ముఖ్యమో.. ఆ కథలో భాగమయ్యే నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా అంతే ముఖ్యమని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ చిత్రసీమలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. ఇటీవల 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ.. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి నటించిన 'పాకెట్ నోవెల్' కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు. 'పాకెట్ నోవెల్'లో విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని మాళవిక

అతను ఇంత పెద్ద హీరో అవుతాడని అస్సలు అనుకోలేదు.



టాలీవుడ్ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు రెజీనా కసాండ్రా. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ చిత్రాల్లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఒకప్పుడు వరుస సినిమాలతో సందడి చేసిన రెజీనా.. ప్రస్తుతం విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ంజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. చిన్న వయసులోనే కెమెరా ముందు కనిపించిన ఆమె.. కేవలం తొమ్మిదేళ్ల వయసులోనే పిల్లల టీవీ కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించింది. తన చలాకీ మాటలు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అప్పట్లోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత నటనపై ఆసక్తితో సినిమాల్లోకి అడుగుపెట్టింది. టీనేజ్‌లోనే తమిళ చిత్రంలో కీలక పాత్ర పోషించి వెండితెరపై తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు అందుకుంటూ దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది.రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. చిన్న వయసులోనే కెమెరా ముందు కనిపించిన ఆమె.. కేవలం తొమ్మిదేళ్ల వయసులోనే పిల్లల టీవీ కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించింది. తన చలాకీ మాటలు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అప్పట్లోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత నటనపై ఆసక్తితో సినిమాల్లోకి అడుగుపెట్టింది. టీనేజ్‌లోనే తమిళ చిత్రంలో కీలక పాత్ర పోషించి వెండితెరపై తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు అందుకుంటూ దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. 2012లో వచ్చిన 'శివ మనసులో శ్రుతి' సినిమాతో రెజీనా తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయమైంది. ఈ చిత్రంలో తన సహజమైన నటనతో ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. అంతేకాదు, ఈ సినిమాతోనే సైమా ఉత్తమ తొలి నటి అవార్డును కూడా అందుకుంది. ఆ తర్వాత రెజీనా తెలుగులో

మహేష్ బాబు వారణాసిలో మరో సర్‌ప్రైజ్..



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి గతంలో బాహుబలి కోసం కిలికి అనే ప్రత్యేక భాషను సృష్టించిన విషయం తెలిసిందే. సినిమాలోని కల్పిత ప్రపంచానికి తగ్గట్టుగా ఆ భాషను రూపొందించడం అప్పట్లో ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు వారణాసి కోసం కూడా అలాంటి ప్రయోగమే చేస్తున్నారనే వార్త సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది.

టాలీవుడ్ స్టార్ హీరో ఇంట పెళ్లి సందడి..




టాలీవుడ్ యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు అంజనా పెళ్లి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈనెల 18న ఆమె మూడుముళ్ల బంధంలోకి అడుగుపెట్టనుం ది. దాదాపు 13 ఏళ్లుగా ప్రేమలో ఉన్న అంజనా ఇప్పుడు పెద్దల సమక్షంలో ప్రియుడితో కలిసి ఏడడుగులు నడవనుంది. అయితే అంజనాకు కాబోయే భర్త ఎవరన్నది ఇంకా అధికారిక సమాచారం బయటకు రాలేదు. అయితే ఈ ప్రేమ పక్షుల ఫొటోలు మాత్రం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. వీటిని చూసిన సినీ ప్రముఖులు, అభిమానులు కాబోయే దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు చెబుతున్నారు. చూడముచ్చటి జంట అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కాగా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో స్టార్ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు అర్జున్ సర్జా. 1988లో కన్నడ నటి నివేదితను ప్రేమించి పెళ్లి చేసుకున్నారీ యాక్షన్ కింగ్. వీరికి ఐశ్వర్య, అంజనా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్ద కూతురు ఐశ్వర్య హీరోయిన్ గా రాణిస్తోంది. అలాగే తన తండ్రి వ్యాపారం, నిర్మాణ సంస్థ పనులు కూడా చూసుకుంటోంది.ఇక అర్జున్ చిన్న కూతురు అంజనా మాత్రం సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటోంది. తన ఫ్యామిలీ నేపథ్యానికి భిన్నంగా బిజినెస్ ఉమెన్ గా రాణిస్తోంది. 2023లో హ్యాండ్ బ్యాగుల తయారీ సంస్థను ప్రారంభించింది అంజనా. ఇక్కడ తయారయ్యే హ్యాండ్ బ్యాగులన్నీ కూడా కేవలం పండ్ల తొక్కలు , కూరగాయల తొక్కలు, నార వంటి వాటితోనే తయారు చేస్తారు. పర్యావరణానికి అనుకూలంగా తయారు చేస్తున్న ఈ హ్యాండ్ బ్యాగులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం బిజినెస్

శ్రీకాంత్, ఊహల ప్రేమకథ ఎలా మొదలయ్యిందో తెలుసా..



నటుడు శ్రీకాంత్ మేక, తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రస్థానంపై గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడుతూ, ప్రేమకు నిర్వచనం అండర్‌స్టాండింగ్ అని స్పష్టం చేశారు. కేవలం ఆకర్షణతో కూడిన ప్రేమ శాశ్వతం కాదని, నమ్మకం, పరస్పర అవగాహన బంధాన్ని బలపరుస్తాయని ఆయన వివరించారు. తన సతీమణి ఊహతో ప్రేమ వివాహం చేసుకోవడానికి గల కారణాలను పంచుకున్నారు. ఇద్దరూ కలిసి నాలుగు సినిమాలు చేయగా, ఊహ మెంటాలిటీ, ఆమె సాఫ్ట్ నేచర్ తనకు బాగా నచ్చాయని, తనలో కనిపించిన ఆ లక్షణాలే ఆమె పట్ల ప్రేమకు దారితీశాయని చెప్పారు. శ్రీకాంత్ తన వంటల అభిరుచి గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఇంట్లో వంటగదిలోకి వెళుంటారా అని అడగ్గా, ఇంట్లో కాదు కానీ, తన స్వగ్రామం కర్ణాటకలోని గంగావతిలో స్నేహితులతో కలిసి వంటలు చేస్తుంటానని తెలిపారు. అక్కడ తమకు ఒక హౌస్ ఉందని, స్నేహితులతో వెళ్లినప్పుడు బయట నుంచి తెప్పించుకోవడం కాకుండా, స్వయంగా వంట కార్యక్రమాలు పెట్టుకుంటామని చెప్పారు. పప్పుచారు, చికెన్ వంటివి కూడా వండుతానని, తన భార్య ఊహకు ఫోన్ చేసి వంట పద్ధతులు కనుక్కుంటానని సరదాగా వెల్లడించారు.తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ, తనకు బాగా నచ్చిన దర్శకులలో కె. రాఘవేంద్ర రావు, కృష్ణవంశీ ముందుంటారని చెప్పారు. ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విశ్వనాథ్ అందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు ఎక్కువ ఫ్రెండ్షిప్ ఉందని, "ఒరే ఒరే" అనుకునేంత చనువు

ఒకప్పుడు ఊపేసింది.. ఇప్పుడు సినిమాలకు దూరంగా



ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నిలదొక్కుకోవడం అంత సులభమైన విషయం కాదు. అందం, అభినయం, టాలెంట్ ఉన్నా.. సరైన సమయంలో మంచి అవకాశాలు రావడం కూడా చాలా ముఖ్యం. అందుకే ఒకప్పుడు వరుస సినిమాలతో సందడి చేసిన చాలామంది హీరోయిన్లు.. ఆ తర్వాత క్రమంగా ఇండస్ట్రీకి దూరమైపోయారు. కొందరు పూర్తిగా కనుమరుగైపోగా.. మరికొందరు సోషల్ మీడియా ద్వారా తమ అభిమానులకు టచ్‌లో ఉంటున్నారు. అలాంటి హీరోయిన్ల జాబితాలో పూనమ్ బజ్వా కూడా ఒకరు. ఒకప్పుడు తన క్యూట్ లుక్, చక్కని చిరునవ్వు, గ్లామర్‌తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ భామ..ప్రస్తుతం సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం అప్పుడప్పుడూ తన లేటెస్ట్ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తోంది. పూనమ్ బజ్వా తెలుగు చిత్ర పరిశ్రమలోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది హీరో నవదీప్ నటించిన సినిమాతో. ఆ తర్వాత 'ప్రేమంటే ఇంతే' చిత్రంలో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. తన అందం, స్క్రీన్ ప్రెజెన్స్‌తో అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత వచ్చిన 'బాస్' సినిమాలో నాగార్జునతో కలిసి కనిపించింది.ప్రస్తుతం సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.